IndiaFirst
LIFE INSURANCE

**Publication: Vishalandhra** **Date: Sunday, 21st December, 2014**

**Edition: Visakhapatnam**

# ఆలోచనలకు అద్దం పట్టిన ఆవిష్కరణలు

విశాఖపట్నం (వి.వి): ఇండియన్ ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ 'హ్యాపీ ఇండియా' రెండో దశలో భాగంగా విద్యార్థులు తమ ప్రాజెక్టులను వినూత్నంగా ప్రదర్శించారు. సీతమ్మధారలోని ఆంధ్రా బ్యాంకు బిల్డింగ్ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్య, ఆరోగ్యం, రక్షణ, ఆర్థిక తదితర అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ బిజినెస్ యూనిట్ హెడ్ వెంకట రంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాజెక్టులను శని, ఆదివారం సమర్పించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 22వ తేదీన ఎంపికైన 25 ప్రాజెక్టులను ప్రకటిస్తామని తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి ప్రాజెక్టు అమలవుతుందని ఈ దశలో 25 వేల రూపాయలు అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ లలితప్రసాద్, ఏజీఎంలు కమలాకరరావు, రవిరామ్, బుల్లయ్య కళాశాల ప్రొఫెసర్ మాలతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

A Joint Venture of
Bank of Baroda Legal & General Andhra Bank